చైతన్యరథం

# లెక్క... పక్కా!

## ఓట్ల లెక్కింపు నేడే



- రాష్ట్ర ప్రజల్లో పరాకాష్టకు చేరిన జగన్ వ్యతిరేకత
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా భారీ గెలుపుతో వైసీపీ ఓటమి సంకేతాలు
- కూటమి ఏర్పాటుతో డీలాపడిన జగన్ శిబిరం
- నెలకుపైగా వైసీపీ నోట ఓటమి మాట
- నేటి కౌంటింగ్‌లో గందరగోళానికి కుట్రల బాట
- కూటమి భారీ గెలుపు తథ్యమన్న ఎగ్జిట్ పోల్స్
- ఐదేళ్ల జగనాంధకారానికి నేటితో తెర

రాష్ట్ర ప్రజలు ఆతృతగా ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. రాష్ట్రంలో 175 శాసనసభ, 25 లోక్ సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో చరమాంకమైన ఓట్ల లెక్కింపు ఈరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. లెక్కింపు మొదలైన మొదటి రెండు గంటల్లోనే గెలుపోటముల సరళి తెలిసే అవకాశముంది. నేటి మధ్యాహ్నానికి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎవరి పక్షాన నిలబడ్డారో స్పష్టమైనా.. తుది ఫలితాలు సాయంత్రానికి వెలువడతాయని ఎన్నికల అధికారులు తెలిపారు.

### ఎందుకీ ఉత్కంఠ?

రాష్ట్రంలో గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలన ఒక చీకటి అధ్యాయమని అధిక శాతం ప్రజలు, మీడియా, పరిశీలకులు చాలాకాలంగా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. గత ఎన్నికల్లో ఒక్కఛాన్స్ అంటూ జగన్‌రెడ్డి చేసిన అభ్యర్థనను ప్రజలు మన్నించి 151 శాసనసభ స్థానాల్లో గెలిపిస్తే.. అటువంటి సదవకాశాన్ని పూర్తిగా దుర్వినియోగం చేసుకొని నవ్యాంధ్ర రాజకీయ చరిత్రలో చీకటి అధ్యాయానికి రూపకర్తగా మిగిలిపోయే దుస్థితిని జగన్‌రెడ్డి చేజేతులా సృష్టించుకున్నాడన్నది పరిశీలకుల అభిప్రాయం.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొద్ది క్షణాల్లోనే ప్రజావేదిక విధ్వంసంతో మొదలైన జగన్‌రెడ్డి పాలన.. రాజధాని అమరావతి, వివిధ వ్యవస్థల విధ్వంసంతో కొనసాగుతూ.. పోలింగ్ రోజైన మే 13న మాచర్లలో ఈవీఎం విధ్వంసం వరకూ కొనసాగింది. అధికార గణం నియంతృత్వ, అరాచక పోకడలతో, వ్యక్తుల కనీస హక్కుల హననంతో రాష్ట్రంలో సామాన్యుడి బతుకుకు గౌరవం లేకుండా పోయింది. వైసీపీ అరాచక మూకల దాడులు, దౌర్జన్యాలతో సామాన్యుడు నిరంతరం బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన దుస్థితి ఏర్పడింది. జగన్‌రెడ్డి అసమర్థ పాలన, అనాలోచిత విధానాలతో అన్ని వర్గాల ప్రజలు కష్టనష్టాలకు గురయ్యారు. రాష్ట్రంలో సంక్షేమం సంక్షోభంలో పడింది. అభివృద్ధి అడ్రస్ లేకుండా పోయింది. మోయలేని రుణభారంతో రాష్ట్రం అప్పుల దిబ్బగా మిగిలింది. ఇటువంటి జగనాంధకారం నుంచి రాష్ట్ర ప్రజలు విముక్తి కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు జరగనున్న ఓట్ల లెక్కింపుపట్ల రాష్ట్ర ప్రజల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.

### కూటమి ఏర్పాటు-గెలుపు సంకేతాలు

స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని జగన్ సర్కార్ అక్రమంగా గత ఏడాది సెప్టెంబర్ 9న అరెస్టు చేసి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో నిర్బంధించింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ జైలులో చంద్రబాబును సెప్టెంబర్ 14న పరామర్శించి జగన్‌రెడ్డి చేసిన దారుణంతో చలించిపోయి తెదేపాతో జనసేన పొత్తును ప్రకటించి రాజకీయ సంచలనం సృష్టించారు. జగన్ ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలనివ్వనంటూ పవన్‌కల్యాణ్ చేసిన ప్రకటనపట్ల రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. అప్పటి నుండే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి కౌంట్ డౌన్ ప్రారంభమైందన్న అభిప్రాయం ఏర్పడింది. పవన్ కల్యాణ్ కృషితో తెదేపా-భాజపా-జనసేన కూటమి ఏర్పడింది. ఈ కూటమి ప్రభావాన్ని అంచనా వేసిన జగన్‌రెడ్డి, కూటమి ఏర్పాటును భగ్నం చేయటానికి ప్రయత్నించి విఫలమయ్యాడు.

మూడు పార్టీల కూటమితో రాష్ట్ర ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఓటమి స్పష్టమనే అభిప్రాయం క్రమేణ బలపడుతూ వచ్చినా.. అంతకుముందే ఈ దిశగా సంకేతాలు లభించాయి. గత ఏడాది మార్చిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం విజయఢంకా మోగించి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి మొదటి షాక్ ఇచ్చింది. 108 నియోజకవర్గాలతో ముడిపడివున్న మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ సీట్లను తెదేపా గెలుచుకొని రాష్ట్రంలో నెలకొన్న జగన్‌రెడ్డి వ్యతిరేకతకు అద్దం పట్టింది.

గత ఏడాది జనవరి 27న తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన యువగళం యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా భారీ స్పందన లభించింది. జగన్ ప్రభుత్వం, వైసీపీ మూకల దమననీతితో ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి సంశయించిన రాష్ట్ర ప్రజల్లో యువగళం యాత్ర ధైర్యాన్ని నింపింది.

గత ఏడాది సెప్టెంబర్‌లో జగన్‌రెడ్డి ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు రాష్ట్రంలోనే కాక, దేశ విదేశాల్లో నిరసనలు వ్యక్తమయ్యాయి. 52 రోజుల నిర్బంధం తరువాత చంద్రబాబు జైలు నుండి విడుదలై విజయవాడ సమీపంలోని ఉండవల్లిలోని స్వగృహానికి రోడ్డుమార్గం ద్వారా రావటానికి 14 గంటల సమయం పట్టింది. దారి పొడవునా ప్రజలు, ముఖ్యంగా మహిళలు రాత్రంతా చంద్రబాబు రాక కోసం వేచి ఉండి నీరాజనాలు పట్టారు. ఈ ప్రజాస్పందన జగన్‌రెడ్డి శిబిరంలో కలవరాన్ని సృష్టించింది.

ఈ ఏడాది మార్చి 16న కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన వెంటనే చంద్రబాబు నాయుడు ప్రజాగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మండుటెండల్లో వందకుపైగా సభల్లో ప్రసంగించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. ఈ సభలకు భారీ స్పందన లభించింది. ఏప్రిల్ 14న ప్రధాని నరేంద్రమోదీ,చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లతో ప్రారంభమైన కూటమి సంయుక్త సభలకు ప్రజలు భారీ మద్దతు తెలిపారు. ఈ విధంగా వ్యక్తమైన ప్రజాస్పందన ఎన్నికల్లో జగన్‌రెడ్డి ఓటమికి స్పష్టమైన సంకేతాలనిచ్చింది.

### ఎగ్జిట్ పోల్స్

రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో నెలకొన్న జగన్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతకు శనివారం వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ అద్దం పట్టాయి. రాష్ట్ర ఎన్నికల్లో 3పార్టీల కూటమి భారీ విజయాన్ని చేజిక్కించుకోనుందని పేరుగాంచిన, విశ్వసనీయత కలిగిన 25 రాష్ట్ర, జాతీయస్థాయి సర్వే సంస్థలు వెల్లడించాయి.

లోక్‌సభ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి భారీ గెలుపుతో కేంద్రం లో 3వసారి ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశాయి. దీనికి భిన్నంగా.. ఒకటి రెండు మినా కొన్ని అనామక సంస్థలు వైసీపీకి అనుకూలంగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను వెల్లడించాయి. ఎగ్జిట్ పోల్స్ ఫలితాల వెల్లడితో జగన్ శిబిరం పూర్తిగా డీలా పడిపోయింది.

### వైసీపీ నోట ఓటమి మాట

రాష్ట్రంలో మూడు పార్టీల కూటమి ఏర్పాటుతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఖంగుతిన్నారు. ఎన్నికల సభల్లో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఓడిపోయినా పెద్దగా బాధపడనని వ్యాఖ్యానించి తన మనసులోని ఓటమి భయాన్ని బయట పెట్టుకున్నారు. మే 5న రాష్ట్ర డీజీపి కె రాజేంద్రనాథ్‌రెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ చేసింది. ఇది జరిగిన మరుసటి రోజే.. రాష్ట్రంలో ఎన్నికలు సరిగా జరుగుతాయన్న నమ్మకం తనకులేదని జగన్‌రెడ్డి తన ఓటమి భయాన్ని మరోసారి వెల్లడించుకున్నారు.

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కనుసన్నల్లో నియమ నిబంధనలకు వ్యతిరేకంగా నడుచుకున్న కొంతమంది జగన్ భక్త ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కేంద్ర ఎన్నికల సంఘం వేటు వేయటం జగన్ శిబిరాన్ని షాక్ మీద షాక్‌లకు గురిచేసింది. నిస్పృహకు గురైన జగన్ గణం ఎన్నికల సంఘంపైనా దాడికి దిగజారింది. ఎన్నికల సంఘం కూటమి నేతల ఒత్తిళ్ల మేరకు పనిచేస్తోందని తరచుగా ఆరోపణలు చేసింది. ఆఖరుకు.. రాష్ట్ర ఉన్నత పోలీసు అధికారులు కూడా అధికార పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారంటూ అధికార పార్టీ నాయకులు తమ బేలతనాన్ని ప్రదర్శించుకొని, పార్టీ ఓటమివైపు పయనిస్తోందని వెల్లడించుకున్నారు.

ఈ ఎన్నికల్లో భారీగా నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో బెంబేలెత్తిన వైసీపీ నేతలు.. ఓట్ల లెక్కింపుపై కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన సవరణలు, వివరణలు తమకు వ్యతిరేకంగా ఉన్నాయంటూ అధికార వైసీపీ హైకోర్టును, సుప్రీం కోర్టును కూడా ఆశ్రయించి ఎదురుదెబ్బలు తింది. ఎన్నికల్లో జగన్‌రెడ్డికి తప్పదన్న సంకేతాలకు పరాకాష్టగా మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్వాయి గేటు బూత్‌లో ఈవీఎం విధ్వంసానికి పాల్పడి.. 20 ఏళ్లుగా తమకు కంచుకోటగా ఉన్న మాచర్లలో వైసీపీకి అపజయం అనివార్యమన్న సంకేతాన్నిచ్చారు. ఈ ఓటమి భయంతోనే వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తమ పార్టీ కౌంటింగ్ ఏజెంట్ల శిక్షణా శిబిరంలో మాట్లాడుతూ.. నియమాలను పట్టించు కోకుండా కౌంటింగ్ రోజు అడ్డదిడ్డంగా వాదించి, కౌంటింగ్‌లో గందరగోళాన్ని సృష్టించగలిగిన వారే ఏజెంట్లుగా ఉండాలని పిలుపునిచ్చి అడ్డంగా దొరికిపోయాడు. పలువురు వైసీపీ నేతలు మాట్లాడిన తీరుతో నేటి కౌంటింగ్‌లో వీలైనంత మేరకు గందరగోళం సృష్టించాలని వైసీపీ కుట్ర పన్నినట్లు సమాచారం. తెదేపా ఇచ్చిన ఫిర్యాదుతో తాడేపల్లి పోలీసులు సజ్జలపై కేసు నమోదు చేసి ఎన్నికల తరువాత రాష్ట్రంలో జరగనున్న రాజకీయ మార్పుకు స్పష్టమైన సంకేతాలిచ్చారు.

ఈ పరిణామాలు.. నేడు జరగనున్న ఓట్ల లెక్కింపులో రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు అని, దేశానికి హ్యాట్రిక్ పధాని నరేంద్ర మోదీ అన్న లెక్క పక్కాగా తేలుతుందని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం.

---

# అప్పులు తెచ్చి సొంత కాంట్రాక్టర్లకు చెల్లింపులు

- తాజాగా మరో రూ.4 వేల కోట్ల అప్పులకు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు
- ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు అప్పులు, చెల్లింపులు చేయకుండా అడ్డుకోవాలి
- చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి
- సీఈసీకి అచ్చెన్నాయుడు లేఖ

అమరావతి(చైతన్యరథం): బినామీ, సొంత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారం అప్పులు చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు ఎటువంటి అప్పులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలువరించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని అచ్చెన్నాయుడు కోరారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)కు సోమవారం అచ్చెన్నాయుడు లేఖ రాశారు. అప్పులపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీకే దాటివేసిందని లేఖలో పేర్కొన్నారు. ఈఏడాది చేసిన అప్పుల్లో ఎక్కువ శాతం అప్పులు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాతే చేశారు. తెచ్చిన



అప్పులను బినామీ కాంట్రాక్టర్లకు, కంపెనీలకు బిల్లుల రూపంలో చెల్లించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు.

తాజాగా ఈ మంగళవారం మరో రూ.4,000కోట్ల అప్పులకు దరఖాస్తు చేసినట్లు ఆర్‌బీఐ ప్రకటన ద్వారా తెలిసింది. ముందు వచ్చిన వారికి ముందుగా (ఫిఫో) బిల్లులు చెల్లించాలన్న సీఎఫ్ఎంఎస్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇప్పుడు తెస్తున్న రూ.4 వేల కోట్లు అప్పులు సైతం సొంత కాంట్రాక్టర్లకు చెల్లించాలని చూస్తున్నారు. జూన్ 4, 2024న ఎన్నికల ఫలితాల రానున్న నేపథ్యంలో అధికారం కోల్పోతున్న ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో అప్పులు చేయడం రాజ్యాంగ విరుద్ధం. కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని ఎన్నికల ఫలితాలు విడుదలయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎటువంటి అప్పులు, చెల్లింపులు చేయకుండా అడ్డుకోవాలి. ఇష్టానుసారం అప్పులు చేసేందుకు సహకరిస్తూ.. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న అధికారులపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు కోరారు.

చైతన్యరథం

# ఐదేళ్ల కష్టాలకు నేటితో విముక్తి

- ఎన్నికల్లో శ్రమించిన అందరికీ అభినందనలు
- కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలి
- ఓట్ల లెక్కింపులో అనుమానం వస్తే వెంటనే ఆర్వోకు ఫిర్యాదు చేయాలి
- పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై రాద్ధాంతం చేస్తున్న వైసీపీకి సుప్రీంకోర్టులోనూ మొట్టికాయలే
- కౌంటింగ్‌లో హింసకు వైసీపీ కుట్ర
- కూటమి కౌంటింగ్ ఏజెంట్లు సంయమనం కోల్పోవద్దు
- నిబంధనలు అమలయ్యేలా పట్టుబట్టాలి
- టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు సూచనలు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రప్రజలు ఐదేళ్ల పాటు పడ్డ కష్టాలకు మంగళవారంతో అడ్డుకట్ట పడబోతోం దని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్డీఏ కూటమి విజయం కోసం ఎన్నికల్లో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభి నందిస్తున్నానన్నారు. మంగళవారం ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని, లెక్కింపులో ఏ అను మానం వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారి (ఆర్వో)కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ?

కూటమి కౌంటింగ్ ఏజెంట్లతో సోమవారం టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన చంద్రబాబు పలు సూచనలు చేశారు. ఐదేళ్లు ఎంతో కష్టపడ్డారు. ఈ కష్టాన్ని, శ్రమ ను మరో 24 గంటల పాటూ కొనసాగించాలి. ఎన్నో విపత్కర పరిస్థితులను ఎదుర్కొని నిలబడ్డాం. పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై రాద్ధాం తం చేయాలనుకున్న వైసీపీకి సుప్రీంకోర్టులోనూ మొట్టికాయలు తప్పలేదు. ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ కౌంటింగ్‌లో హింసకు పాల్ప డేందుకు కుట్రపన్నుతోంది. కూటమి కౌంటింగ్ ఏజెంట్లు సంయమనం కోల్పోవద్దు. నిబంధనల మేరకే కౌంటింగ్ జరిగేలా పట్టుబట్టాలి. కౌంటింగ్ ఏజంట్లు ఎలా వ్యవహరించాలో ఇప్పటికే శిక్షణ ఇచ్చాం. ఏజెంట్లు నిర్దేశిత సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లాలి. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు... తర్వాత ఈవీఎం ఓట్ల లెక్కింపు జరు గుతుంది. అన్ని రౌండ్లు పూర్తయ్యే వరకు ఏజెంట్లు ఎవరూ బయటకు రావొద్దు. కంట్రోల్ యూనిట్ నెంబర్ ప్రకారం సీల్‌ను ప్రతి ఏజెంట్ సరి చూసుకోవాలి. ప్రతి ఒక్కరూ 17-సీ ఫాం దగ్గర ఉంచుకుని పోలైన ఓట్లను... కౌంటింగ్‌లో వచ్చిన ఓట్లను సరి చూసు కోవాలి. అన్ని రౌండ్లు పూర్తయ్యాక పోలైన ఓట్లకు, కౌంటింగ్‌లో వచ్చిన ఓట్లకు తేడా ఉంటే వీవీప్యాట్‌లు లెక్కిస్తారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్‌కు వెళ్లిన ఏజెంట్లకు ఏ మాత్రం అనుమానం వచ్చినా ఆర్వోకు అభ్యంతరం తెలపవచ్చు. ఆర్వోలకు ఇచ్చిన ఫిర్యాదుల పై ఎక్నాలెడ్జ్‌మెంట్ తప్పకుండా తీసుకోవాలి. మనకున్న అభ్యంతరాలపై నిబంధనలు పాటిస్తూనే అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. డిక్లరేషన్ ఫామ్ తప్పకుండా తీసుకోవాలి.

అనారోగ్య కారణాలతో ఏజెంట్ ఎవరైనా రాలేకపోతే నిబంధనల ప్రకారం కౌంటింగ్‌కు ముందే మరొకరిని నియమించుకునే వెసులుబాటు ఉంది. నిబంధనలు అమలయ్యేలా చూడటంలో ఎవరూ రాజీ పడొద్దు. ప్రతి ఓటూ కీలకమే అనేది ఏజెంట్లు గుర్తుంచుకుని లెక్కింపు ప్రక్రియలో పాల్గొనాలని చంద్రబాబు సూచించారు.

## సైకిల్ తొక్కటం సమాజానికి, వ్యక్తికి ఎంతో మేలు

- సైకిల్ తొక్కే ప్రతి ఒక్కరికీ చంద్రబాబు శుభాకాంక్షలు



అమరావతి(చైతన్యరథం): ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సోషల్ మీడియా లో స్పందించారు. సైకిల్ తొక్కే ప్రతి ఒక్కరికీ ప్రపంచ సైకిల్ దినోత్సవ శుభాకాంక్ష లు తెలిపారు. సైకిల్ తొక్క డం అనేది అన్నింట్లోకి అత్యుత్తమ వ్యాయామం. సైకిల్ తొక్కడం వల్ల వ్యక్తికి, సమాజానికి ఎంతో మేలు చేస్తుంది. అందుకే సైకిల్ తొక్కండి అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాను సైకిల్ తొక్కుతున్నప్పటి ఫొటోను కూడా ఎక్స్‌లో పోస్టు చేశారు.

### టీడీపీకి ఎన్ఆర్ఐ బొద్దులూరి కృష్ణ రూ.25 లక్షల విరాళం



అమరావతి(చైతన్యరథం): ఎన్ఆర్ఐ, వ్యాపారవేత్త బొద్దులూరి కృష్ణ టీడీపీకి రూ.25 లక్షల విరాళం ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో సోమవారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిని కలిసి చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత ఎల్‌వీఎస్ఆర్‌కె ప్రసాద్ పాల్గొన్నారు.

## హింసను ప్రేరేపించేలా సజ్జల, పేర్ని వ్యాఖ్యలు

- కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులను ఆదేశించాలి
- ఈసీకి టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య లేఖ



అమరావతి(చైతన్యరథం): కౌంటింగ్ సందర్భంగా ఉద్రిక్తతలు తలెత్తేలా, హింసను ప్రేరేపించేలా మాట్లాడుతున్న వైసీపీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, పేర్ని నానిపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులను ఎన్నికల సంఘం ఆదేశించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. వైసీపీ నాయకుల రెచ్చగొట్టే వ్యాఖ్యల నేపథ్యంలో కౌటింగ్ కేంద్రాల వద్ద అల్లర్లు జరగకుండా మరింత భద్రతా ఏర్పాట్లు చేసేలా రాష్ట్ర డీజీపీని ఆదేశించాలని కోరారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి వర్ల రామయ్య సోమవారం లేఖ రాశారు. మచిలీపట్నం వైసీపీ ఎమ్మెల్యే పేర్ని నాని ఎన్నికల సంఘంపై అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల సంఘం నిర్ణయాలతో రాష్ట్రంలో అలర్లు చెలరేగే ప్రమాదం ఉందని మాట్లాడుతున్నారు. కౌంటింగ్‌లో వైసీపీకి అనుకూలంగా వ్యవహరించకపోతే అధికారులకు తిప్పలు తప్పవని బెదిరిస్తున్నారు. కౌంటింగ్ ఏజెంట్లు నిబంధనలు పాటించాల్సిన అవసరం లేదని వైసీపీ నేత, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి గత నెల 29న చేసిన వ్యాఖ్యల మాదిరే పేర్ని నాని వ్యాఖ్యలు కూడా ఉన్నాయి. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వీరిద్దరిపై పలు ఫిర్యాదులు చేశాము. సజ్జల రామకృష్ణారెడ్డిపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదయింది. సజ్జల రామకృష్ణారెడ్డి, పేర్ని నాని బెదిరింపులకు బయపడి రాయలసీమలోని కొన్ని నియోజకవర్గాలలో రిటర్నింగ్ అధికారులు సెలవులకు దరఖాస్తు చేశారు. వైకాపా నాయకులు మీడియా ముందు మాట్లాడేటప్పుడు భాష పట్ల జాగ్రత్తగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. సజ్జల, పేర్ని నానిల వ్యాఖ్యలు శాంతియుత, నిష్పాక్షిక ఎన్నికలకు విఘాతం కలిగించేలా ఉన్నాయి. వారిపై కఠిన చర్యలు తీసుకునేలా రాష్ట్ర పోలీసులను ఆదేశించాలని ఈసీని వర్ల రామయ్య కోరారు.

## ఎన్టీఆర్ ఫౌండేషన్‌కు మన్నవ మోహన్‌కృష్ణ రూ.2 కోట్లు విరాళం

టీడీపీ అధినేత చంద్రబాబుకు చెక్కు అందజేత

అమరావతి(చైతన్యరథం): ఎన్టీఆర్ ట్రస్ట్ అనుబంధ విభాగమైన ఎన్టీఆర్ ఫౌండేషన్‌కు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ రూ.2 కోట్లను విరాళంగా అందించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిని సోమవారం ఉండవల్లి నివాసంలో కలిసి చెక్కు అందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఎంతో మంది పేద విద్యార్థులను ట్రస్టు ద్వారా చదివిస్తున్నారన్నారని మోహన్ కృష్ణ అన్నారు. భారీ విరాళం అందించిన మోహన్ కృష్ణను చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు వేమూరి రవి, ఎన్ఆర్ఐ గొట్టిపాటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబు రాకతో టీడీపీ కార్యాలయంలో కోలాహలం



- ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేతలు, శ్రేణులు
- సీఎం, సీఎం అంటూ నినాదాలతో హోరెత్తించిన కార్యకర్తలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మే 13న పోలింగ్ తర్వాత తొలిసారిగా సోమవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయానికి విచ్చేశారు. ఈసందర్భంగా చంద్రబాబుకు టీడీపీ నాయకులు, శ్రేణులు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబుకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. అధినేత రాకతో టీడీపీ జాతీయ కార్యాలయంలో సందడి నెల కొంది. సీఎం, సీఎం అంటూ కార్య కర్తలు చేసిన నినాదాలతో టీడీపీ ఆఫీసు ప్రాంగణం అంతా కోలాహలం నెల కొంది. ఎన్నికల నేపథ్యంలో, పార్టీ కార్యాలయంలో ఉండి పనిచేసిన నేతలను చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు.

చైతన్యరథం

సంపాదకీయం

## బై బై జగన్!

[illegible]

# చెడపకురా.. చెడేవు!

[illegible]

[illegible]

-నీరుకొండ ప్రసాద్

[illegible]

## మాటకు మాట



[illegible]



[illegible]

చైతన్యరథం

# నేటి కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

## పటిష్ట ఏర్పాట్లు చేశామన్న సీఈఓ

- ఉదయం 8 గంటలకు ప్రారంభం
- తొలుత పోస్టల్‌బ్యాలెట్, అరగంట తరువాత ఈవీఎం ఓట్ల లెక్కింపు
- 111 నియోజకవర్గాల్లో మధ్యాహ్నం 3 లోపే లెక్కింపు పూర్తి
- తొలుత కొవ్వూరు, నర్సాపురం.. చివరగా చంద్రగిరి, రంపచోడవరం ఫలితాలు
- రాత్రి 8-9 గంటల మధ్య తుది ఫలితాలు




అమరావతి: ఎన్నికల ప్రక్రియలో తుది అంకమైన కౌంటింగ్‌కు చేరుకున్నామని, మంగళవారం జరిగే ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముకేష్ కుమార్ మీనా తెలిపారు. సచివాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు వివిధ దశల్లో జరిగాయి. ఆ క్రమంలో మే 13వ తేదీన ఏపీలో లోక్‌సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలకు సైతం పోలింగ్ ఒకే దశలో జరిగింది. ఏపీలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు 2,387 మంది అభ్యర్థులు పోటీ చేయగా, 25 లోక్‌సభ స్థానాలకు 454 మంది అభ్యర్థులు పోటీ చేశారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల ఓట్లతోపాటు ఏపీ, ఒడిశా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఈ నెల 4వ తేదీన వెలువడనున్నాయి. అందుకోసం ఎన్నికల సంఘం పటిష్టమైన చర్యలు చేపట్టిందని సీఈఓ చెప్పారు.

కొన్ని లెక్కింపు కేంద్రాలకు స్వయంగా వెళ్లి ఏర్పాట్లు పరిశీలించాం. ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేశాము. మంగళవారం (జూన్ 4న) ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్, 8.30 నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతున్నప్పటికీ, 8.30 నుంచి రెండు రకాల ఓట్ల లెక్కింపు సమాంతరంగా సాగుతుంది. లోక్‌సభ ఓట్లకు సంబంధించి ఈవీఎం ఓట్ల లెక్కింపునకు 2,443 కౌంటింగ్ టేబుళ్లు, 443 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు, అసెంబ్లీ ఈవీఎం ఓట్ల లెక్కింపునకు 2,446 కౌంటింగ్ టేబుళ్లు, 557 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఏర్పాటు చేశాం. ఏపీలో మొత్తం 3.33కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈసారి పోస్టల్ బ్యాలెట్లు ఎక్కువగా వచ్చాయి. 4.61 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. 26,473 మంది హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు వేశారు. 26,721 మంది సర్వీసు ఓటర్లు కూడా ఎలక్ట్రానిక్ విధానంలో ఓటు వేశారు. రాష్ట్రవ్యాప్తంగా 33 ప్రాంతాల్లో 401 కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేశాం. రాష్ట్రానికి 119 మంది కౌంటింగ్ అబ్జర్వర్లను ఈసీ నియమించిందని సీఈఓ తెలిపారు.

ప్రతి ఈవీఎం కౌంటింగ్ టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఉంటారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్ వద్ద ఏఆర్వో, కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్ ఉంటారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద ప్రతి అభ్యర్థికి ఒక ఏజెంట్ ఉంటారు. కౌంటింగ్ హాల్లోకి వెళ్లేందుకు కౌంటింగ్ సిబ్బందికి, అభ్యర్థులకు, ఏజెంట్లకు, కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం లభించిన వాళ్లకు మాత్రమే అనుమతి ఉంటుంది. ఈసీ అనుమతి ఉన్న మీడియా సిబ్బంది కూడా కౌంటింగ్ హాల్లో ప్రవేశించవచ్చు. ప్రతి కౌంటింగ్ కేంద్రంలో మీడియాకు ప్రత్యేక రూమ్ ఏర్పాటు చేస్తాం. వారికి ఇప్పటికే పాస్‌లు కూడా ఇచ్చేశాం. నోడల్ ఆఫీసర్ పర్యవేక్షణలో మీడియా సిబ్బంది నిర్దిష్ట సమయం పాటు కౌంటింగ్ హాల్లో ప్రవేశించి ఫొటోలు, వీడియోలు తీసుకోవచ్చు... కానీ ఇష్టం వచ్చినట్టు కౌంటింగ్ హాల్లో తిరగడం కుదరదు. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నాం. ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా భద్రతా బలగాలను మోహరిస్తున్నాం. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ఠ భద్రత ఉందని సీఈఓ చెప్పారు.

### రాత్రి 8 -9 గంటల మధ్య తుది ఫలితాలు

అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం లెక్కింపునకు 27 రౌండ్లు పడుతుంది. ఫలితాలు వచ్చేందుకు సుమారు 9 గంటల సమయం పడుతుంది. రాజమహేంద్రవరం,నరసాపురం లోక్‌సభ నియోజకవర్గాల లెక్కింపులో 13 రౌండ్లు ఉన్నాయి.. ఇక్కడ ఫలితాలు వచ్చేందుకు సుమారు 5 గంటలు పడుతుంది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో 13 రౌండ్లలో ఓట్ల లెక్కింపు ముగుస్తుంది. ఇక్కడ 5 గంటల్లోనే మొదటగా ఫలితాలు వస్తాయి. విశాఖ జిల్లా భీమిలి, నంద్యాల జిల్లా పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాల్లో 26 రౌండ్లు ఉన్నాయి. ఇక్కడ కూడా ఫలితాలు వచ్చేందుకు 9 నుంచి 10 గంటలు పడుతుంది. చంద్రగిరి, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాల ఫలితాలు అన్నిటికంటే ఆఖరున వెలువడతాయి. ఈ రెండు నియోజకవర్గాలకు సంబంధించి 29 రౌండ్ల పాటు ఓట్లను లెక్కిస్తుండడమే అందుకు కారణం. మొత్తమ్మీద చూస్తే... 111 నియోజకవర్గాల్లో ఆరు గంటల్లోనే ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది. దాదాపు అన్ని నియోజకవర్గాల తుది ఫలితాలు రాత్రి 8 గంటల నుంచి 9 గంటల మధ్య వెలువడతాయని సీఈఓ తెలిపారు.

### అల్లర్లకు పాల్పడితే గెంటివేత

ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అవాంతరాలు కలిగించేందుకు యత్నించే వారిని నిర్దాక్షిణ్యంగా బయటకు పంపించి వేస్తామని సీఈఓ స్పష్టం చేశారు. లెక్కింపు సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో కఠినంగా ఉండాలని చెప్పారు.

పోస్టల్ బ్యాలట్ల లెక్కింపు విషయంలో ఈసీ మార్గదర్శకాలను పాటించాలని నిర్దేశించారు. కౌంటింగ్ పూర్తయిన వెంటనే ప్రతి ఈవీఎంకు సీల్ వేసి భద్రపరచాలి. ఫలితాల ప్రకటనకు సంబంధించిన ఫాం-21సీ/21ఈలను కౌంటింగ్ మరుసటి రోజే కేంద్ర ఎన్నికల సంఘానికి అందేలా చూడాలి. ఇండెక్స్ కార్డులో తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా ఆ కార్డును పూరించాలి. ఆయా కార్డులన్నీ ఈ నెల 8 లోపు కార్యాలయానికి అందజేయాలని వివరించారు.

---

## ఎన్నికల ఫలితాల తర్వాత మంత్రులు రాష్ట్రం వదలి పారిపోవడం ఖాయం

### టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమా ఎద్దేవా



అమరావతి: అధికారం పోతోందని వైసీపీ మంత్రులు, సలహాదారులు పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. అధిక అప్పులు చేసి ఏం చేయాలో అర్థం కాక వైసీపీ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. అధికారం పోతోందని తెలిసి వైసీపీ నాయకులకు పిచ్చిపట్టినట్టైందని ఎద్దేవా చేశారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో బోండా ఉమామహేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ మంత్రులు, సలహాదారులు టీడీపీ నేతలపై పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని మండిపడ్డారు. 5 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచారని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజల జీవితాలతో వైసీపీ ఆడుకుందని ఫైర్ అయ్యారు. గత నెల నుంచి రూ.30 వేల పై చిలుకు అప్పులు తెచ్చారు, ఏంచేశారు? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రానికి రూ.13 లక్షల కోట్ల అప్పులయ్యాయి. ఈ డబ్బులన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. వైసీపీ ఘోర పరాజయంపాలు కానుందని అన్ని సర్వేలు చెబుతున్నాయన్నారు. బందిపోటు దొంగను పట్టుకోవడానికి ఊరంతా ఏకమైనట్లు జగన్‌ని ఊరి పొలిమేర దాటించడానికి ప్రజలంతా ఏకమయ్యారని సెటైర్లు గుప్పించారు. మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఓటమి భయంతో ఈవీఎంలు పగులగొట్టారని ధ్వజమెత్తారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఓటమి భయంతో తిరగబడండని కౌంటింగ్ ఏజెంట్లకు సూచించారన్నారు. జగన్ అవినీతి, అసమర్థ పాలన వల్ల ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని ఆరోపించారు. వైసీపీ మంత్రులు జూన్ 4 తర్వాత రాష్ట్రం వదలి పారిపోవడం ఖాయమని ఎద్దేవా చేశారు. ఎన్నికల సంఘం పెట్టిన నియమ నిబంధనల ప్రకారమే కౌంటింగ్ జరగాలని బోండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

---

## పిన్నెల్లికి సుప్రీంకోర్టు షాక్

### కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లోకి వెళ్లొద్దని ఆంక్షలు

- అరెస్ట్ చేయకుండా ఉపశమనమా?
- న్యాయవ్యవస్థను అపహాస్యం చేయటమే
- హైకోర్టు ఆదేశాలను తప్పుబట్టిన సర్వోన్నత న్యాయస్థానం
- పాల్వాయిగేటు టీడీపీ పోలింగ్ ఏజెంట్ శేషగిరిరావు పిటిషన్‌పై విచారణ



న్యూఢిల్లీ: మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించింది. ఆయన కౌంటింగ్ కేంద్రంలోకి, ఆ పరిసరాల్లోకి వెళ్లకూడదని ఆదేశాలు జారీ చేసింది. మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయిగేటు పోలింగ్‌బూత్ టీడీపీ పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు దాఖలు చేసిన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సోమవారం విచారణ చేపట్టింది. పిన్నెల్లి అరెస్టుకు హైకోర్టు కల్పించిన వెసులుబాటును ఎత్తివేయాలని శేషగిరిరావు తన పిటిషన్లలో పేర్కొన్నారు. పోలింగ్ రోజున మే 13 మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయి గేటు పోలింగ్‌బూత్‌లో ఈవీఎంలను ధ్వంసం చేసిన కేసు, మరో మూడు కేసుల్లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఈ నెల 6 వరకు అరెస్టు చేయవద్దంటూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే.

హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ నంబూరి శేషగిరిరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈవీఎం ధ్వంసంతో పాటు తనపై హత్యాయత్నం చేశారని, పిన్నెల్లి నుంచి తనకు ప్రాణహాని ఉందని తెలిపారు. కౌంటింగ్ రోజు కూడా ఆయన హింసకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. దీనిపై సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా ఈవీఎం ధ్వంసం వీడియోను ధర్మాసనం ఎదుట పిటిషనర్ తరఫు న్యాయవాదులు ప్రదర్శించారు. దీనిపై ఏం చెబుతారని ధర్మాసనం ప్రశ్నించగా, పిన్నెల్లి తరఫు న్యాయవాదులు చెప్పేదేమీ లేదన్నారు. దీంతో న్యాయమూర్తులు స్పందిస్తూ.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కౌంటింగ్ కేంద్రానికి వెళ్లకూడదని ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ పరిసర ప్రాంతాలకు కూడా పిన్నెల్లి వెళ్లకూడదన్నారు. పిన్నెల్లిని అరెస్టు చేయకుండా ముందస్తు ఉపశమనం కలిగించిన ఏపీ హైకోర్టు ఆదేశాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఆదేశాలు ఇచ్చి హైకోర్టు తప్పు చేసిందని, ఇలా చేయడం న్యాయాన్ని అపహాస్యం చేయడమేనని ధర్మాసనం అభిప్రాయపడింది. అలాగే పిన్నెల్లి కేసును ఈ నెల 6వ తేదీన విచారించి, తగు విధంగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు సూచించింది.

### హత్యాయత్నం కేసులు

పాల్వాయి గేటు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఏజెంట్ శేషగిరిరావుపై పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి దాడి చేశారు. ఆ ఘటనలో పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఓ పోలీస్ అధికారిపై దాడి చేయడంతో మరో హత్యాయత్నం కేసు ఫైల్ చేశారు. పాల్వాయి గేట్ గ్రామంలో ఈవీఎంను పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. ఈసీ ఆదేశాలతో పోలీసులు అరెస్ట్ చేసేందుకు రంగంలోకి దిగారు. ఇంతలో పిన్నెల్లి హైకోర్టును ఆశ్రయించడంతో జూన్ 6 వరకు అరెస్ట్ చేయొద్దని స్పష్టం చేసింది.

చైతన్యరథం

# 'అప్పుల ఆంధ్రప్రదేశ్'గా మార్చిన జగన్‌రెడ్డి

## టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య విమర్శ

- కమీషన్ల కక్కుర్తితో పరిమితికి మించి అప్పులు
- తెచ్చిన అప్పులు తెచ్చినట్లుగా సొంత కాంట్రాక్టర్లకు చెల్లింపులు
- ఎన్నికల నోటిఫికేషన్ తరువాత రూ.25 వేల కోట్ల అప్పులు
- తాజాగా తెస్తున్న రూ.4వేల కోట్లను కదిలించరాదు
- వాటితో ఎవరికీ చెల్లింపులు జరపకూడదు
- సజ్జల, పేర్ని, వైసీపీ నేతలపై డీజీపీ నిఘా పెట్టాలి

అమరావతి(చైతన్యరథం): కమీషన్‌ల కక్కుర్తితో జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కోటిఫికేషన్ వచ్చిన తరువాత కూడా దాదాపు రూ.21 వేల కోట్లు అప్పులు తెచ్చి అస్మదీయ కాంట్రాక్టర్లకు కట్టబెట్టి కమీషన్‌లు దండుకున్నారని విమర్శించారు. తాజాగా ఆర్బీఐలో బాండ్ల ద్వారా మరో రూ. 4 వేల కోట్లు అప్పులు తెస్తున్నారన్నారు. ఉమ్మడి, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో 66 సంవత్సరాల్లో 18 మంది సీఎంలు రూ. 3,62,375 కోట్లు అప్పు చేస్తే జగన్‌రెడ్డి ఒక్కడే ఈ ఐదేళ్లలో రూ.8 లక్షల కోట్లు అప్పులు తెచ్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### చెల్లింపులపై శ్వేతపత్రం ఇవ్వాలి

ఎన్నికల ప్రకటన తరువాత జగన్‌రెడ్డి తెచ్చిన రూ.21 వేల కోటల్లో ఎవరికి ఏ మేర చెల్లింపులు జరిపారో శ్వేతపత్రం విడుదల చేయాలి. ఇప్పుడు తాజాగా ఆర్బీఐ బాండ్ల ద్వారా తెచ్చే రూ.4 వేల కోట్లలో ఒక్క రూపాయిని కూడా చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ సత్యనారాయణ ఎవరికీ చెల్లించకూడదు. మంగళవారం ఉదయం10 గంటల కల్లా రాష్ట్రంలో ఏపార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందో తెలిసిపోతుంది. ఈ ప్రభుత్వం అప్పుగా తెచ్చిన రూ.4వేల కోట్లు కదిలించకుండా అలానే ఉంచాలి. ఎవరికీ చెల్లింపులు చేయకూడదు. ఆ నిధుల ను ప్రజా సంక్షేమానికి ఎలా ఖర్చు పెట్టాలో వచ్చే ప్రభుత్వం చూసుకుంటుంది. ఆ ఇద్దరు అధికారులు ఆశిస్తున్న ప్రభుత్వం అధికారంలోకి రాదు. ఇన్ని ఆరోపణలు ఎదుర్కొంటున్న జవహర్‌రెడ్డికి సీఎస్‌గా కొనసాగే నైతిక హక్కు లేదు.



మంగళవారం ఉదయం 10.30 కల్లా తప్పుకోవడం మేలు. ఇంత చెబుతున్నా వినకుండా అప్పు తెచ్చిన నిధులను కాంట్రాక్టర్లకు చెల్లిస్తే అది దురుద్దేశపూరితంగా కమీషన్‌ల కోసం ఇచ్చినట్లే. కమీషన్‌లు దండుకోవడానికే ప్రతి మంగళవారం ఆర్బీఐ బాండ్ల కోసం వైసీపీ నేతలు ఎదురుచూస్తున్నారని వర్ల విమర్శించారు.

### అప్పులకోసం ఆరాటం

గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా ప్రతి సోమవారం పోలవరం కోసం పాటు బడితే, వైసీపీ పాలకులు ప్రతి మంగళవారం అప్పులకోసం ఆరాట పడ్డారు.

చంద్రబాబు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ పెట్టి ప్రజా సమస్యలను పరిష్కరిస్తే, జగన్ ప్రతి శుక్రవారం కోర్టుకు వెళతారు. జగన్‌రెడ్డి కూలగొట్టిన ప్రజావేదిక తిరిగి సగర్వంగా నిలబడుతుంది. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకుని తప్పించుకు తిరుగుతున్న జగన్ ఇకకోర్టులకు హాజరు కాకుండా తప్పించుకోలేడని వర్ల దుయ్యబట్టారు.

### సజ్జల, పేర్నిపై డీజీపీ నిఘా పెట్టాలి

సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీమంత్రి పేర్ని నాని కదలికలు, వారి ఫోన్లపై డీజీపీ నిఘా పెట్టాలి. కౌంటింగ్ సక్రమంగా జరగకుండా అల్లర్లు సృష్టించాలని వారిద్దరు యత్నిస్తున్నారు. అల్లర్లకు తాడేపల్లి ప్యాలెస్‌లో ఏ ప్రణాళికలు రచిస్తున్నారో కూపీలాగుతూ పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. క్రిమినల్ మైండ్‌తో ఉన్న వైసీపీ నేతల కుట్రలను అడ్డుకునేందుకు డీజీపీకి సరైన ఎన్నికల సంఘం సరైన మార్గదర్శకాలు ఇవ్వాలి.

జగన్ భక్తులుగా మారి చట్టాలను ఉల్లంఘించి మరీ అధికార పార్టీ సేవలో తరిస్తున్న ఐపీఎస్ అధికారులు సీతారామాంజనేయులు, కొల్లి రఘురామిరెడ్డి, మాజీ డీజీపీ కొల్లి రాజేంద్రనాథ్ రెడ్డి కదలికలపై ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ నిఘాపెట్టాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

---

## సోషల్ మీడియాపై నిరంతర నిఘా

- బెదిరింపులు, వ్యక్తిగత దూషణలకు పాల్పడితే కఠిన చర్యలు
- పోస్టులు పెట్టే వారిని, ప్రోత్సహించే వారినీ వదలం
- కౌంటింగ్ నేపథ్యంలో డీజీపీ హెచ్చరిక



అమరావతి: సోషల్ మీడియాలో బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా స్పష్టం చేశారు. రాష్ట్రంలో మంగళవారం ఓట్ల లెక్కింపు చేపడుతున్న నేపథ్యంలో డీజీపీ స్పందించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కౌంటింగ్ తర్వాత మీ అంతు చూస్తామంటూ సోషల్ మీడియాలో కొంత మంది వ్యక్తులు ప్రత్యర్థుల పట్ల బెదిరింపులకు పాల్పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థి శిబిరా లకు సవాలు విసురుతూ సమాజంలో అశాంతి సృష్టిస్తున్నారని, మరి కొందరు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారని వివరించారు. అలాంటి వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమ ని, వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదుచేసి రౌడీషీట్లు తెరుస్తా మని డీజీపీ హెచ్చరించారు. పీడీ యాక్ట్ వంటి కఠినమైన చట్టాలను కూడా ప్రయోగిస్తామని స్పష్టంచేశారు. అంతేకాదు, అలాంటి బెది రింపు పోస్టులు ఎవరి ప్రోద్బలంతో పెడుతున్నారో కూడా విచారణ జరుపుతామని, వారిని కూడా వదలబోమని తెలిపారు. బెదిరింపు పోస్టులను, వీడియోలను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకోవడం, షేర్ చేయడం నిషిద్ధం అని స్పష్టం చేశారు. గ్రూప్ అడ్మిన్‌లు అలాంటి పోస్టులను ప్రోత్సహించవద్దని తెలిపారు. ఈ విషయాన్ని అందరూ గమనించాలని, సోషల్ మీడియా పోస్టులపై పోలీస్‌శాఖ నిరంతర నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని డీజీపీ పేర్కొన్నారు.

### చంద్రగిరి వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

*- రీ పోలింగ్ పిటిషన్ కొట్టివేత*

న్యూఢిల్లీ: రీ పోలింగ్ కోసం చంద్రగిరి వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. చంద్రగిరి నియోజకవర్గంలో ఫారం 17ఏ, ఇతర డాక్యుమెంట్ల విషయాన్ని మరోసారి పరిశీలించాలని.. నాలుగు కేంద్రాల్లో రీపోలింగ్ జరపాలని ఆయన పిటిషన్ వేశారు. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఇందులో జోక్యం చేసుకునేందుకు కారణాలేమీ కనిపించట్లేదని పేర్కొంది. ఇదే విషయమై మోహిత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను ఇంతకు ముందు హైకోర్టు కొట్టేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో మోహిత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ అరవింద్‌కుమార్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారణ జరిపి మోహిత్ రెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చింది.

---

## సజ్జల, పేర్ని నానిని పోలీసులు కస్టడీలోకి తీసుకోవాలి

- వారు బయటుంటే కౌంటింగ్‌కు అవాంతరాలు
- ఓటమి భయంతో వైసీపీ నేతల అవాకులు చవాకులు
- ప్రభుత్వ ఉద్యోగులకు పేర్ని బెదిరింపులు
- దౌర్జన్యాలకు దిగేవారే కౌంటింగ్ ఏజెంట్లుగా వెళ్లాలని సజ్జల సిగ్గులేని మాటలు
- సజ్జల డైరెక్షన్‌లోనే ఆరా మస్తాన్ సర్వే
- ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ భూపాల్‌రెడ్డి



అమరావతి(చైతన్యరథం): ఓటమి భయంతో వైసీపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగులను కూడా బెదిరిస్తున్నారని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ భూపాల్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీమంత్రి పేర్ని నాని ఉద్యోగులను బెదిరిస్తున్నార న్నారు. మరోపక్క ప్రభుత్వ సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డి కౌంటింగ్ కేంద్రాల్లో అల్లర్లను ప్రేరేపించేలా దౌర్జన్యాలకు దిగేవారే కౌంటింగ్ ఏజెంట్లుగా వెళ్లాలని చెప్పటం సిగ్గుచేటన్నారు. సజ్జల, పేర్నిలాంటి వ్యక్తులు బయట ఉంటే ఉద్రిక్తతలు చోటుచేసుకునే అవకాశం ఉంది. కావున కౌంటింగ్ ముగిసే వరకు వారిద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకోవాలని రామ్‌భూపాల్ రెడ్డి డిమాండ్‌చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ పేర్ని నాని బెదిరిస్తే భయపడే స్థితిలో ఉద్యోగులు, టీడీపీ కార్యకర్తలు లేరని స్పష్టం చేశారు. గత ఐదేళ్లుగా వైసీపీ పాలకులు ఎంత అణిచివేతకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో టీడీపీ నేతలు నిలబడ్డారు. వైసీపీని ఛీత్కరించిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఆ పార్టీకి బుద్ధి చెప్పారు. వైసీపీ బెదిరింపులకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు భయపడ రు. టీడీపీ ఉద్యోగులకు వెన్నుదన్నుగా ఉంటుంది. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్ జరి గేలా ఉద్యోగులు చూడాలని రామ్‌భూపాల్‌రెడ్డి కోరారు.

### సజ్జల మాటలు సిగ్గుచేటు

దాడులు దౌర్జన్యాలకు దిగేవారే కౌంటింగ్ ఏజెంట్లు గా వెళ్లాలని సజ్జల చెప్పడం సిగ్గుచేటు. దీనిపై అధి కారులకు ఫిర్యాదు చేసినా సజ్జలను అరెస్ట్‌చేయక పోవడం దారుణం. ఎన్నికల కౌంటింగ్‌లో గందర గోళాన్ని సృష్టించేందుకు వైసీపీ నేతలు శతవిధాలా ప్రయత్నిస్తు న్నారు. 2019లో అధికారం కోల్పోయినప్పుడు టీడీపీ హుందాగా ఓటమిని అంగీకరించింది. ప్రజలు ఇచ్చిన తీర్పును హుందాగా తీసుకోకుండా అల్లర్లు సృష్టించేందుకు వైసీపీ నేతలు కుట్రపన్నుతు న్నారు. ప్రజలను, ఉద్యోగులను భయపెట్టేం దుకు ప్రయత్నిస్తున్న పేర్ని, సజ్జలను పోలీసులు అదుపులోకి తీసుకొని కౌంటింగ్ ప్రక్రియకు ఆటంకం కలగకుండా చూడాలని రామ్ భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.

### సజ్జల సూచనల మేరకే ఆరా మస్తాన్ సర్వే

ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించబోతుం ది. వైసీపీ అరాచక పాలన నుండి ఏపీ ప్రజానికానికి విముక్తి కలుగుతుంది. ఆ మేరకు ప్రజలు తీర్పు ఇచ్చారు. సర్వే సంస్థలు మెజార్టీ భాగం కూటమి గెలుస్తుందని చెప్పాయి. ఆరా మస్తాన్ మాత్రమే వైసీపీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. సజ్జల, ఆయన తనయుడు భార్గవ్ రెడ్డి ఇచ్చిన మార్గదర్శకాల మేరకే ఆరా మస్తాన్ సర్వే ఫలితాలు వెల్లడించారని విమర్శిం చారు. ఈ నెల 1వ తేదీన ఆరా మస్తాన్ ఎక్కడ ఉన్నాడో చెప్పాలి. 1వ తేదీ మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 4 వరకు ఎక్కడ ఉన్నారో చెప్పగలరా? ఆ రోజు ప్రభుత్వ సలహాదారు సజ్జల, ఆయన కుమారుడి తో దాదాపు 4 గంటలు భేటీ అయ్యి వారు ఇచ్చిన సలహాలు, సూచనలు అనుగుణంగా ప్రెస్‌మీట్ పెట్టి వైసీపీ అధికారంలోకి వస్తుందని ఆరా మస్తాన్ సర్వే ఫలితాలను వెల్లడించారు. సజ్జల ఇచ్చిన ఫలితాలనే ఆరా మస్తాన్ ప్రకటించాడు. ఆరా సంస్థ చేసిన సర్వే అంతా తప్పు, ఉద్యోగులు, బయట నుండి వచ్చిన ఓట ర్లంతా టీడీపీ కూటమికే ఓటు వేశారు. ఆరా మస్తాన్ ఆసర్వే ఫలితాలు ఇవ్వకుంటే వైసీపీ తరఫున కౌంటింగ్ ఏజెంట్లుగా వెళ్లేందుకు కూడా ఎవరూ దొరకని పరిస్థితి ఉంది. కౌంటింగ్ కేంద్రాలకు ఏజెంట్లను తీసుకెళ్లేం దుకు ఆరా మాస్తాన్‌ను పావుగా సజ్జల ఉపయోగించు కున్నారు అంతే. గెలుపు కూటమిదే. ఎన్నికల ఫలితాల ను చూసి రేపు ఆరా మస్తాన్‌కు, వైసీపీ నేతలకు కళ్లు బైర్లు కమ్మడం ఖాయమని రామ్ భూపాల్‌రెడ్డి ఉద్ఘాటించారు.

# ఓట్ల లెక్కింపు నేపథ్యంలో...

# భారీగా పోలీసుల మోహరింపు



అమరావతి: రాష్ట్రంలో జూన్ 4న ఓట్ల లెక్కింపు సందర్భంగా పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఎన్నికల రోజు, తర్వాత జరిగిన ఘర్షణల నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పోలింగ్ తేదీన, అనంతరం పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో తీవ్ర అలజడి చెలరేగింది. దీంతో ఆయా జిల్లాల్లో భారీగా పోలీసులను మోహరించారు. ఇక ఓట్ల లెక్కింపు అనంతరం రాష్ట్రవ్యాప్తంగా హింస చోటు చేసుకునే అవకాశాలున్నాయని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో భారీగా పోలీసులను మోహరించారు. అలాగే కేంద్ర సాయుధ బలగాలతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన పోలీసులను సైతం రాష్ట్రానికి రప్పించారు. ప్రతిపక్ష నేత, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, సీఎం వైఎస్ జగన్ నివాసాలతోపాటు వారి పార్టీ కార్యాలయాల వద్ద భారీగా భద్రతను పెంచారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబు స్వగ్రామం నారావారిపల్లెలో ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామంలోని ఆయన నివాసం ముందు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే, కాశిపెంట్ల గ్రామంలో ఉన్న హెరిటేజ్ ప్లాంట్ వద్ద కూడా పోలీసులను మోహరించారు. ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేస్తూ అనుమానాస్పద వ్యక్తులను విచారించి పంపుతున్నారు. నారావారిపల్లెలోకి కొత్త వ్యక్తులు కానీ, అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే సమాచారం అందించాలని పోలీసులు స్థానిక ప్రజలకు సూచించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రత్యేకమైన పటిష్టమైన చర్యలు చేపట్టారు.

అలాగే కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్లపై నగర బహిష్కరణ విధించారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి.. ఆ యా ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మరోవైపు రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతాలు అటు ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని తడ వద్ద, ఇటు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం వద్ద భద్రతతోపాటు నిఘాను మరింత పటిష్ఠ పరిచారు.

అయితే ముఖ్యంగా మాచర్లలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎం ధ్వంసం చేసిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో పల్నాడు పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎక్కడికక్కడ పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ప్రధాన పార్టీల అభ్యర్థులైన కాసు మహేష్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, చదలవాడ అరవింద్‌బాబు ఇళ్ల వద్ద ఇనుప ఫెన్సింగ్ నిర్మించారు. ఎంపీ లావు కృష్ణదేవరాయలు కార్యాలయం వద్ద భద్రత పెంచారు. ప్రధాన రహదారిపై ఎక్కడికక్కడ బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ సమయంలో అల్లర్లు జరగకుండా తగినంత బలగాలను సిద్ధం చేశారు. జిల్లాలో పోలింగ్ రోజు జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాల్సిందిగా ఎలక్షన్ కమిషన్ ఆదేశించడంతో ఏర్పాట్లు మరింత పటిష్ఠం చేశారు. ఓట్ల లెక్కింపు రోజే కాకుండా.. అనంతరం రెండువారాల పాటు రాష్ట్రం పోలీసుల నిఘాలో ఉండనుంది. అయితే ఎక్కడ ఎటువంటి అంవాఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఈసీ పటిష్ఠమైన చర్యలు చేపట్టింది. ఓ వేళ ఎవరైనా గీత దాటితే.. వారిని కఠినంగా శిక్షించేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోనుంది.

## నేడు 'మద్యం' బంద్

### వైన్‌షాప్‌లు, బార్ల మూసివేతకు ఈసీ ఆదేశాలు

అమరావతి: ఓట్ల లెక్కింపు నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేయనున్నారు. కౌంటింగ్ దృష్ట్యా మద్యం దుకాణాలు, బార్లను మూసేయాలని ఎక్సైజ్ శాఖను ఈసీ ఆదేశించింది. కౌంటింగ్ జరిగే ఈ నెల 4వ తేదీని డ్రై డేగా పరిగణించాలని పేర్కొంది. ఇలాఉంటే స్థానిక పరిస్థితుల కారణంగా కొన్ని జిల్లాల్లో ఈ నెల 3,4,5 తేదీల్లో మద్యం దుకాణాలు, బార్లను మూసివేతకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

## బెంగళూరు రేవ్ పార్టీలో సినీ నటి హేమ అరెస్ట్

### 14 రోజుల రిమాండ్



బెంగళూరు: తెలుగు సినీనటి హేమను రేవ్ పార్టీ కేసులో బెంగళూరు సీసీబీ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. అరెస్ట్ అనంతరం ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి, కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి 14 రోజుల పాటు జుడిషియల్ రిమాండ్ విధించారు. బెంగళూరు శివారులోని ఫామ్ హౌస్‌లో గత నెల 20న జరిగిన రేవ్ పార్టీలో హేమ పాల్గొన్నారు. ఆమె రక్త నమూనాలో డ్రగ్స్ పాజిటివ్‌ను గుర్తించారు. దీంతో విచారణకు రావాలని ఆమెకు సీసీబీ పోలీసులు మూడు సార్లు నోటీసులు ఇచ్చారు. రెండుసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆమె హాజరు కాలేదు. మూడోసారి నోటీసుతో విచారణకు హాజరయ్యారు. ఉదయం నుంచి ఆమెను సీసీబీ పోలీసులు విచారించారు. అనంతరం ఆమెను అరెస్ట్ చేశారు. రేవ్ పార్టీ నిర్వహణలో ఆమె కీలకపాత్ర వహించినట్లుగా పోలీసులు గుర్తించినట్లుగా తెలుస్తోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

### సుమోటోగా స్వీకరించిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సుమోటో పిటిషన్‌గా ఆ రాష్ట్ర హైకోర్టు స్వీకరించింది. ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు పత్రికల్లో వచ్చిన కథనాలను సుమోటోగా హైకోర్టు స్వీకరించింది. ఎస్‌ఐబి మాజీ డీసీపీ ప్రభాకర్‌రావు, ఏసీపీలు భుజంగరావు, ప్రణీతరావు, ఎస్పీ తిరుపతన్న ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు పత్రికల్లో కథనాలు వచ్చాయి. బీఆర్‌ఎస్ మూడోసారి అధికారంలోకి రావడానికి పలువురు రాజకీయనేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు భుజంగరావు వాంగ్మూలం ఇచ్చారని పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో హైకోర్టు న్యాయమూర్తి ఫోన్ సైతం టాప్ చేసినట్లు భుజంగరావు వెల్లడించినట్లు పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. ఈ కథనాలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక అరాదే ధర్మాసనం సుమోటోగా స్వీకరించింది. మంగళవారం మధ్యాహ్నం ఈ పిటిషన్‌ను సీజే ధర్మాసనం విచారించనున్నది.

## పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారం..

# సుప్రీంలో వైసీపీకి ఎదురుదెబ్బ

- ఓట్ల లెక్కింపు అంశంలో జోక్యానికి సర్వోన్నత న్యాయస్థానం నిరాకరణ
- వైసీపీ వేసిన ఎస్ఎల్‌పీని తోసిపుచ్చిన వైనం
- ఇప్పటికే తిరస్కరించిన ఏపీ హైకోర్టు



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి (వైసీపీ)కి సుప్రీంకోర్టు సైతం గట్టి షాక్ ఇచ్చింది. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు అంశంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) జారీ చేసిన మార్గదర్శకాలను సవాల్ చేస్తూ వైసీపీ వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ)ను సర్వోన్నత న్యాయస్థానం తోసివుచ్చింది. ఈ వ్యవహారంలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఇదే వ్యవహారంపై ఏపీ హైకోర్టు ఇప్పటికే వైసీపీ పిటిషన్‌ను తిరస్కరించింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రతి అంశం మీద కోర్ట్ మెట్లు ఎక్కడం న్యాయస్థానాలతో మొట్టికాయలు తినడం సర్వ సాధారణంగా మారిపోయింది. హై కోర్టు కాదంటే ఇక్కడ తిన్న మొట్టికాయిలు సరిపోలేదంటూ సుప్రీంకోర్టు తలుపు తట్టడం అనవాయితీగా మారింది. ఈ క్రమంలోనే సోమవారం మరోసారి సుప్రీంకోర్టులో వైసీపీకి చుక్కెదురయింది.

పోస్టల్ బ్యాలెట్ల ఓటరు డిక్లరేషన్‌కు సంబంధించిన 'ఫాం-13ఏ' పై అటెస్టింగ్ అధికారి సంతకం ఉండి ఆ అధికారి పేరు, హోదా, అధికారిక ముద్ర (సీలు) లేకున్నా ఆ ఓట్లు చెల్లుబాటవుతాయంటూ మే 30న ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులపై వైసీపీ తొలుత ఏపీ హైకోర్టును ఆశ్రయించింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేయాలంటూ రిట్ పిటిషన్ వేసింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు వైసీపీ వాదనలను తిరస్కరిస్తూ జూన్ 1న తీర్పు వెలువరించింది.

హైకోర్టులో వాదనల సందర్భంగా ఎన్నికల సంఘం (ఈసీ) తరపు న్యాయవాది వాదిస్తూ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున అందులో జోక్యం చేసుకోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఒకవేళ పిటిషనర్‌కు ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఫలితాల తరువాత ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని సూచించారు. ఈసీ వాదనతో జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ న్యాపతి విజయ్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. పిటిషన్‌ను తిరస్కరిస్తూ తీర్పు వెలువరించింది.

అయితే హైకోర్టు తమ వాదనను పట్టించుకోలేదంటూ వైసీపీ ఆదివారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మరోవైపు ఈ కేసులో హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ వేసిన విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ. సుప్రీంకోర్టులో కేవియట్ వేశారు. తీర్పు వెలువరించే ముందు తన వాదనలు కూడా వినాలని కోరారు. అయితే వైసీపీ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

## మరింత విస్తరించిన 'నైరుతి'

### ఆశాజనకంగా కదలికలు

అమరావతి: తొలకరి పలకరింపుతో రాష్ట్రం పులకరిస్తోంది. మూడు నెలలుగా ఎండ తీవ్రత, వర్షాభావంతో అల్లాడిన ప్రజలు, రైతులకు ఊరటనిచ్చేలా నైరుతి రుతుపవనాలు మూడు రోజులు ముందుగానే రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ సారి దేశంలో నైరుతి రుతుపవనాల కదలికలు ఆశాజనకంగా ఉన్నాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మే 30న కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు సోమవారం మధ్య అరేబియా సముద్రంలోనూ, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లోనూ, రాయలసీమ, కోస్తాంధ్ర, తెలంగాణలోని కొన్ని ప్రాంతాలకు, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, వాయువ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించాయని ఐఎండీ వివరించింది. సాధారణంగా జూన్ ఐదో తేదీకల్లా రాయలసీమ, దక్షిణ కోస్తాలో కొన్ని భాగాల్లోకి రుతుపవనాలు ప్రవేశిస్తుంటాయి. కాగా నైరుతి రుతుపవనాలు తెలంగాణలో చురుగ్గా కదులుతున్నాయి. ఉపరితల ఆవర్తనం కారణంగా సోమవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది.

మూడు రోజుల పాటు తెలంగాణలోని దక్షిణ ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు నమోదు కావొచ్చునని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు ముందుకు కదిలేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ తెలిపింది. దక్షిణ భారతదేశంలోని మిగిలిన భాగాలకు, దక్షిణ చత్తీస్‌గఢ్, దక్షిణ ఒడిశా, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, వాయువ్య బంగాళాఖాతంలోని చాలా భాగాలకు మరో నాలుగైదు రోజుల్లో రుతుపవనాలు చేరుకుంటాయని వెల్లడించింది.

# ప్రజల్లో వైసీపీపై ఉన్న కసి ఎన్నికల ఫలితాల్లో కనిపిస్తోంది

**- టీడీపీ సీనియర్ నేత జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో వైసీపీ, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిపై ఉన్న కసి, వ్యతిరేకత ఎన్నికల ఫలితాల్లో కనిపించస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. ఇటీవల వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు అందుకు ఒక సంకేతం మాత్రమేనని, అసలు ఫలితాల్లో వైసీపీ కళ్లుబైర్లు కమ్మడం, ఆ పార్టీ భూస్థాపిత కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కూటమి కనీసం 150కి పైగా అసెంబ్లీ స్థానాలు, 20కి పైగా లోక్‌సభ స్థానాలతో విజయ కేతనం ఎగరవేయనుందని జీవీ స్పష్టం చేశారు. జూన్-4న రాబోతున్నవి ఎన్నికల ఫలితాలే కాక రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రజలంతా రాసిన శాసనంగా అభివర్ణించారు. వైసీపీ ఐదేళ్ల పరిపాలన, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అరాచకాలు, దుర్మార్గాల పట్ల ప్రజలు ఎంతగా విసిగిపోయారో ఎగ్జిట్‌పోల్ ఫలితాలు కూడా స్పష్టం చేశాయన్నారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో ప్రజల తీర్పు తెలుగుదేశంపార్టీ మరింత బాధ్యతను పెంచిందన్నారు. రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని తరిమికొట్టి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలనే ప్రజలందరు కృతనిశ్చయంతో ఓట్లేశారన్నది సుస్పష్టమన్నార. ఐదేళ్ల నరకం నుంచి మార్పు కోరుతూ యువతరం నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కవర్గం వారు తెలుగుదేశం కూటమివైపు నిలవబట్టే కనీవినీ ఎరగని విజయం సాధించబోతున్నామని పునరుద్ఘాటించారు. అయిదేళ్లలో అన్నివిధాల గాడితప్పిన రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్ట గలిగిన శక్తి సామర్థ్యాలు, దార్శనికత చంద్రబాబుకే ఉందని ప్రజలు నమ్మారనడానికి రానున్న ఫలితాలే తిరుగులేని నిదర్శనమన్నారు. పోలవరం, అమరావతి పూర్తి కావాలన్నా, యువతకు ఉద్యోగం, అన్నివర్గాలకి సంక్షేమం తెలుగుదేశంతో సాధ్యమని ఈ స్థాయి మద్దతిచ్చారని తెలిపారు. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల ద్వారా చంద్రబాబు పోరాట స్ఫూర్తిని యావత్ దేశం మరొక్కసారి గమనించిందన్నారు. జగన్ అరాచక, ఆటవిక పాలన, ప్రతిపక్షాలపై అన్నిరకాల దాడులని తట్టుకుంటూ చంద్రబాబు రాష్ట్రం, ప్రజల కోసం, వయసు, ఆరోగ్యం కూడా లెక్కచేయకుండా కురుక్షేత్ర యుద్ధమే చేశారన్నారు. తప్పుడు కేసులు పెట్టి ఆయన్ను 50రోజులకు పైగా జైల్లో అక్రమ నిర్బంధం చేసినా ప్రజల కోసం పంటి బిగువున భరించారని, ఇప్పుడు అన్నింటికీ అసలు, వడ్డీ కలిపి తిరిగి చెల్లించేసే సమయం వచ్చిందన్నారు. ఫలితాలపై సర్వేలన్నీ చూస్తే చంద్రబాబు అనుభవం, పవన్, లోకేష్‌ల యువ నాయకత్వం, బాధ్యత, అంకితభావం కలిగిన నాయకులు కావాలని ప్రజలతీర్పులో స్పష్టంగా చెప్పారన్నారు. ఇదే సమయంలో వినుకొండ నియోజవర్గంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కబ్జాలకు కాలం చెల్లిందనీ పేర్కొన్నారు జీవీ. నియోజకవర్గం చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే బొల్లాపై విజయం సాధించబోతున్నామని జీవీ ఆంజనేయులు ధీమా వ్యక్తం చేశారు.



పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుకు ఘనస్వాగతం పలిగిన రిసెప్షన్ కమిటీ సభ్యులు, మాజీ హజ్ కమిటీ డైరెక్టర్ హాజీ హసన్ బాషా. చంద్రబాబుకు ముందస్తు అభినందనలు తెలిపిన హసన్ బాషా. పుష్పగుచ్ఛం ఇచ్చి చంద్రబాబునాయుడుకు ఘనస్వాగతం పలకడం జరిగింది.

# కౌంటింగ్ కేంద్రాలపై ప్రతిక్షణం ఈసీ నిఘా ఉండాలి

**- డిమాండ్ చేసిన టీడీపీ నేతలు ప్రత్తిపాటి పుల్లారావు, లావు శ్రీకృష్ణదేవరాయులు**



చిలకలూరిపేట(చైతన్యరథం): అత్యంత ఉత్కంఠభరితంగా మారిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ప్రతిక్షణం ఎన్నికల సంఘం పటిష్ఠ నిఘా ఉండాలని మాజీమంత్రి, చిలకలూరిపేట అసెంబ్లీ స్థానం కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞప్తి చేశారు. ఎన్ని పగడ్బందీ చర్యలు తీసుకున్నప్పటికీ ఇప్పటికీ కొందరు అధికారులు అధికార వైసీపీ బెదిరింపులు, ఒత్తిళ్లకు తలొగ్గే ప్రమాదం ఉందని, అలాంటి చోట్ల ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే నిజాలు సమాధి కాకుండా ఈసీ ముందు జాగ్రత్తలు, ప్రత్యమ్నాయ నిఘా ఏర్పాటు చూసుకోవాలని వారిద్దరు కోరారు. మరీ ముఖ్యంగా పల్నాడు జిల్లాతో పాటు సమస్యాత్మక కేంద్రాలన్నింటి వద్ద ఈ జాగ్రత్తలు తప్పనిసరన్నారు. ఇప్పటికే వైసీపీ ముఖ్య నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు, బెదిరింపుల నేపథ్యంలో ఇది చాలా కీలకమన్నారు ప్రత్తిపాటి, లావు. అలానే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఆయా బూత్‌లకు ఏజెంట్లుగా ఉన్నవారు కూడా చాలా అప్రమత్తంగా ఉండాలని ఇరువురు నేతలు సూచించారు. ఈ మేరకు సోమవారం చిలకలూరిపేట పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో కౌంటింగ్ కేంద్రాల ఏజెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్తిపాటి పుల్లారావు, లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొని ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ కౌంటింగ్‌కు వెళ్తున్న సభ్యులు ఎన్నికల సంఘం ఇచ్చిన నిబంధనలు, నియమావళిని తప్పక పాటించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏజెంట్లకు ఈసీ నిబంధనలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. అనుమానం వస్తే వెంటనే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. వైకాపా నుంచి ఎవరైనా రెచ్చగొట్టాలని చూసినా సంయమనం పాటించి వెంటనే అధికారులకు ఫిర్యాదులు చేయాలన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. లావు శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు అప్రమత్తమంగా ఉండాలన్నారు. లెక్కింపు రోజున సమయానుకూలంగా ఏజెంట్లు కేంద్రాల వద్దరు చేరుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు చెప్పినట్లు కౌంటింగ్ పూర్తిగా ముగిసి అభ్యర్థులంతా గెలుపు డిక్లరేషన్లు అందుకునే వరకు అప్రమత్తంగా ఉండాలని లావు కోరారు.

## ఏజెంట్లు, అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలి

- పూర్తి ఫలితాలు వచ్చేదాకా అశ్రద్ధ వద్దు
- 144 సెక్షన్ అములో ఉంది అధికారులకు, పోలీస్ యంత్రాంగానికి సహకరిద్దాం
- ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నేతలు, కార్య కర్తలు గత మూడు నెలలు మండు టెం డను సైతం లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించి పోలింగ్ ప్రక్రియ ను విజయంతం చేసే దిశగా కష్టపడి పనిచేశారని నందిగామ నియో జకవర్గం ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. సోమవారం కాకానీ నగర్ కార్యాలయంలో ఆమె ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, జూన్ 4వ తేదీన కౌంటింగ్ రోజు కూటమి కౌటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కాపాడాలన్నారు. ఎన్నికల కోడ్ (ఎంసీసీ) 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రశాంతమైన వాతావరణంలో కౌటింగ్ ప్రక్రియ చేసుకొని అధికారులకు, పోలీస్ యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

## ఓట్ల లెక్కింపునకు కట్టుదిట్టమైన భద్రత అవసరం

- వైసీపీ మూకలు అల్లర్లకు పాల్పడే అవకాశం
- కూటమి ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలి
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ సూచన



అమరావతి (చైతన్యరథం): ఓట్ల లెక్కింపు వేళ కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని, ఓటమి భయంతో ఉన్న వైసీపీ అల్లరి మూకలు ఫలితాలు తారుమారు చేసేందుకు ఘర్షణలకు దిగే అవకాశం ఉందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ వ్యాఖ్యానించారు. కూటమి ఏజెంట్లు వైసీపీ నేతల కవ్వింపు చర్యలకు స్పందించకుండా ఎన్నికల ఫలితాల సరళిపై దృష్టిసారించాలని కోరారు. ఈ మేరకు సోమవారం అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ... నేడు రాబోతున్న ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి 155 స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో వివిధ సంస్థలు వెల్లండిచిన అన్ని ఎగ్జిట్ పోల్స్‌లో కూటమిదే విజయమనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని అన్నారు.

గడిచిన ఐదేళ్లుగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎన్నికల వేళ దేశవిదేశాల్లోని తెలుగువారంతా ఏపీకి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఎన్నికల రోజే తెలుగుదేశం కూటమి గెలుపు ఖాయం అయిపోయిందన్నారు. ఫలితాలు కూటమి అనుకూలంగా ఉంటున్నాయనే భయంతో వైసీపీ పోస్టల్ బ్యాలెట్ల ఓట్లపై అనవసరంగా రాద్ధాంతం చేస్తోందని, ఈ విషయంలో హైకోర్టు చేతిలో మొట్టికాయాలు తిన్న వైసీపీ... సోమవారం సుప్రీం కోర్టులో సైతం మొట్టికాయాలు తిందన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి అరాచక వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పాతర్ల ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఆళ్లపై దాడి అమానుషం

**- హనుమాన్ జంక్షన్ లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు యలమంచిలి రవీంద్ర కుమార్**



గన్నవరం (చైతన్యరథం): ఎన్నికల సందర్భంగా గత నెల 13వ తారీఖున బాపులపాడు మండలం కొత్త మల్లవల్లి గ్రామంలో టీడీపీ రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావుపై శ్రేణులు దాడి చేసిన నేపథ్యంలో సోమవారం సాయంత్రం రంగన్న గూడెంలోని "ఆళ్ళ" నివాసంలో ఎలమంచిలి రవీంద్ర కుమార్ ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావును పరామర్శించి దాడి ఘటన వివరాలు తెలుసుకొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా యలమంచిలి రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... ఉమ్మడి కృష్ణాజిల్లాలోనే వివాదరహితుడుగా సేవ తత్పరుడుగా మంచి పేరు ఉన్న ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు పై దాడి చేయడం అమానుషమన్నారు. నేడు జరిగే కౌంటింగ్‌లో గన్నవరం నియోజకవర్గ నుంచి కూటమి టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు మచిలీపట్నం పార్లమెంటు కూటమి జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి మంచి మెజారిటీతో గెలవడం తథ్యమన్నారు.

ఆళ్ళను పరామర్శించిన వారిలో లైన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ సీనియర్ నాయకులు నందిగం స్వామి, అట్లూరి దిలీప్ కుమార్, మేడికొండ బుజ్జి బాపయ్య, వీరమాచినేని రామబ్రహ్మం, చలసాని వెంకటేశ్వరరావు, గుడపాటి రత్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె లయ తప్పుతోందా..?



గుండెపోటు ప్రాణాపాయకరమైన గుండెకు సంబంధించిన వ్యాధి. ఆధునిక కాలంలో గుండె జబ్బుల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతోంది. ఒకప్పుడు 60 ఏళ్ల దాటిన తర్వాత వచ్చే గుండె జబ్బులు ఇప్పుడు చిన్న వయసులోనే వస్తున్నాయి. పొగత్రాగడం, మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, వంశానుగతంగా వచ్చే జన్యువులు, వ్యాయామలోపం, మానసిక ఒత్తిడి గుండెజబ్బులకు కారణమవుతున్నాయి. గుండెకు రక్తప్రసరణ సాధారణ స్థాయి కంటే తక్కువగా ఉన్నపుడు ఆ వ్యక్తి నడిచినా, మెట్లెక్కినా ఆయాసం, గుండెనొప్పి, గుండె పట్టినట్లు ఉండడం కలుగుతుంది. ఒక్కోసారి భోజనం చేసిన తర్వాత కూడా ఇలా జరగవచ్చు. విరామంతో కాని నాలుక క్రింద నైట్రోగ్లిసరిన్ తీసుకోవడంతో కాని గుండెనొప్పి తగ్గిపోతుంది.

ఇటీవల కాలంలో ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిన వ్యక్తుల వీడియోలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. ఒక వీడియోలో ఓ వ్యక్తి డ్యాన్స్ చేస్తూ ఒక్కసారిగా నేలపై కుప్ప కూలిపోతూ కనిపించారు. మరొక వీడియోలో చేతిలో పూలు పట్టుకొని కనిపిస్తున్న పెళ్లి కూతురు ఉన్నట్లుండి నేలపై పడిపోయారు. మరొక వీడియోలో స్నేహితులతో కలిసి నడుస్తున్న ఓ వ్యక్తి నేలపై కుప్పకూలి మరణించారు.
ఈ వీడియోల నడుమ ట్విటర్‌లో హార్ట్‌ఎటాక్ పేరుతో ఒక హ్యాష్‌ట్యాగ్ కూడా ట్రెండ్ అయ్యింది. ఈ విషయంపై సోషల్ మీడియా వేదికగా చాలా మంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జిమ్‌లో కసరత్తులు చేస్తూ కన్నడ నటుడు పునీత్ రాజ్‌కుమార్ కూడా గుండె పోటుతో మరణించారు.
మరోవైపు హాస్యనటుడు రాజు శ్రీవాస్తవ కూడా ట్రెడ్‌మిల్‌పై పరిగెడుతూ గుండె పోటుతో కుప్పకూలారు. ఆయనకు గుండెపోటు వచ్చినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆ తర్వాత ఆయన మరణించారు. ఇటీవల కాలంలో ఇలాంటి కేసులు పెరుగుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. గుండెలోని రక్త నాళాల్లో రక్త ప్రసరణకు అడ్డంకులు ఏర్పడటం, రక్తనాళాలు పూడుకు పోవడం, రక్తాన్ని గుండె సరిగా సరఫరా చేయలేకపోవడం తదితర కారణాల వల్ల గుండె పోటు వచ్చే అవకాశముందని వైద్యులు చెబుతున్నారు. అయితే, గుండె పోటు వెనుక చాలా కారణాలు ఉండొచ్చు. ఈ విషయంపై నేషనల్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్ లోని చీఫ్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ ఓపీ యాదవ్ బీబీసీతో మాట్లాడారు. ఏదైనా ఊహించని సంకేతాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తం కావాలని ఆయన సూచించారు.



## గుండెపోటు అంటే...

ఒకప్పుడు గుండెపోటు అంటే... మధుమేహం ఉన్న వారికి, శారీరిక శ్రమ లేనివారికి, వయస్సు మీద పడిన వారికి, ఊబకాయం ఉన్న వారికే మాత్రమే వస్తుందని అనుకునేవాళ్ళం.. కానీ ప్రస్తుత కాల పరిస్థితుల్లో గుండె పోటు తీరు మారింది. మాకు రాదులే అనుకోవడానికి లేదు. ఇటీవలి కాలంలో చిన్నా, పెద్దా అని తేడా లేకుండానే గుండెపోటు సమస్య చాలా ఎక్కువగా వస్తుంది. మరీ ముఖ్యంగా జిమ్ చేస్తున్న వారు, ఎక్కువ కసరత్తు చేస్తున్న వారు కూడా ఎంతో మందికి చిన్న వయస్సులోనే గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నారు.



## గుండెపోటు వచ్చే ముందు కనిపించే లక్షణాలు?

వాస్తవానికి కొంతమందిలో తేలికపాటి లక్షణాలుంటాయి.మరికొంతమందికి తీవ్రమైన లక్షణాలు కనిపిస్తుంటాయి. మరికొందరిలో ఎలాంటి లక్షణాలుండవు. కానీ సాధారణంగా గుండెపోటు వచ్చే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయని, కానీ చాలా మంది వాటిని గుర్తించడంలో వైఫల్యంతోనే ముప్పు ముంచుకొస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఆ లక్షణాలు గుర్తించి ప్రాథమిక చికిత్స తీసుకుంటే ప్రాణాపాయం తప్పే అవకాశం చాలా మందిలో ఉంటుందని అంటున్నారు.

1. కడుపులో తీవ్రమైన నొప్పి
2. పొత్తి కడుపు ఉబ్బినట్లుగా అనిపించడం
3. కడుపులో గ్యాస్ పెరిగినట్లు, లేదా అసిడిటీగా అనిపించడం
4. ఛాతిపై ఒత్తిడి పేరుకున్నట్లు అనిపించడం



5. గొంతులో ఏదో ఇరుక్కున్నట్లు అనిపించడం
6. శరీరం మొరాయిస్తున్నట్లుగా అనిపించడం, చాలా అలసటగా ఉండటం
7. ఒకటి లేదా రెండు రోజులకు మించి ఎడమ చెయ్యి లేదా రెండు చేతులలో అకారణంగా నొప్పి, వికారం, వాంతి వచ్చినట్లు

ఉంటే కచ్చితంగా వైద్యుడ్ని సంప్రదించాలి.

## ఎలా మొదలవుతుంది?

గుండె పోటు వచ్చేటప్పుడు మొదటగా అరగంట లేదా అంతకంటే ముందు ఛాతీలో నొప్పి మొదలవుతుందని మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లోని సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ వివేక్ కుమార్ చెప్పారు.
"సాధారణంగా ఎడమ చేతిలోనూ నొప్పి వస్తుంది. ఆ వెంటనే విపరీతంగా చెమటలు పడతాయి. వెంటనే మనం గుర్తించకపోతే గుండె పోటు వచ్చే అవకాశం ఉంటుంది"అని ఆయన చెప్పారు. హాస్పిటల్‌కు బయట గుండెపోటు వచ్చే వారిలో కేవలం 3 నుంచి 8 శాతం మంది మాత్రమే బతికి బయటపడుతున్నట్లు వైద్యులు తెలిపారు.

### లక్షణాలు లేకపోయినా ఎవరూ జాగ్రత్తపడాలి

అధిక బరువు ఉన్నా, హైబీపీ, డయాబెటీస్‌తో భాదపడుతున్నా, ధూమపానం అల వాటు ఉన్నవారంతా గుండెపోటు ప్రమాదం పట్ల అవగాహనతో ఉండాలి
అలాగే ఎక్కువ ఒత్తిడి ఉండే ఉద్యోగాలు చేసేవారిలోనూ గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువ.
ముఖ్యంగా మధ్య వయస్సులో ఉన్న స్త్రీల కన్నా, మగవారికి గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణుల అభిప్రాయం.
మోనోపాజ్ దశలో మహిళలకు ఈస్ట్రోజన్ స్థాయి తగ్గుతుంది. అప్పుడు వారిలో గుండెపోటు ముప్పు పెరుగుతుంది.
65 ఏళ్ల పురుషుల్లో కంటే మహిళల్లో ఎక్కువగా గుండెపోటు వస్తున్నట్లు పలు అధ్యయనాల ద్వారా తెలుసుతుంది.
ఈ నేపథ్యంలో ఇరువురులోనూ అలసత్వం ఏమాత్రం మంచికాదు. మరి ముఖ్యంగా కుటుంబంలో ఎవరికైనా గుండెపోటు వచ్చిన చరిత్ర ఉన్నా తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలి. వంశపారంపర్యంగా కూడా గుండె జబ్బుల బారిన పడే అవకాశం ఉందని అంచనా.





# ఈసారి ఓటింగ్‌లో ప్రపంచ రికార్డు సృష్టించాం

## ♦ 64.2 కోట్ల మంది ఓటు వేశారు | ♦ సీఈసీ రాజీవ్ కుమార్ వెల్లడి

**ఢిల్లీ:** మరికొద్ది గంటల్లో వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాల కోసం యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసింది. ఎన్నికల ముగింపుపై ఈసీ ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటుచేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈసందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో 64.2 కోట్ల మంది ఓటు వేయడంతో మనం ప్రపంచ రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ "తాజా ఎన్నికల్లో మొత్తం 64.2 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ కావడం విశేషం. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారు. 31.2 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ ఇదే. 1.5 కోట్ల మంది పోలింగ్, సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తించారు. 68,763 బృందాలు ఈ ఎన్నికలను పర్యవేక్షించాయి. 135 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చాం. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4లక్షల వాహనాలను ఉపయోగించాం. 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా... ఈసారి ఆ సంఖ్య 39కు తగ్గింది. ఇందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల రీపోలింగ్ జరిగింది. గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే



జమ్మూకశ్మీర్‌లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. మొత్తం అక్కడ 58.54శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కశ్మీర్ లోయలో 51.05శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నాం. రూ.10వేల కోట్ల విలువైన నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయి. 2018లో ఈ సంఖ్య రూ.3500కోట్లుగా ఉంది. ఈ ఎన్నికల సమయంలో సీ-విజిల్ యాప్‌లో 458 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 99.9శాతం ఫిర్యాదులను పరిష్కరించాం. ఇందులో 81.5శాతం వాటికి 100 నిమిషాల్లోపే పరిష్కారం చూపాం. డీప్‌ఫేక్ వీడియోలను నిలువరించాం" అని రాజీవ్ కుమార్ తెలిపారు.

# ఎగ్జిట్‌పోల్స్ అంచనాలతో భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్స్

## 2500 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. కేంద్రంలో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో దలాల్ స్ట్రీట్‌లో బుల్ రంకెలేసింది. దీనికి జీడీపీ గణాంకాలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు తోడవ్వడం మరింత బూస్ట్ ఇచ్చింది. దీంతో అరంభం నుంచి మార్కెట్లు ముగిసేవరకు అదే దూకుడు కొనసాగింది. సూచీల లాభాల పరుగుకు రికార్డులు బద్దలయ్యాయి. మునుపెన్నడూ చూడని సరికొత్త గరిష్టాలను సూచీలు నమోదుచేశాయి.

సెన్సెక్స్ తొలిసారి 76,400 మార్కును అందుకోగా... నిఫ్టీ సైతం 23,200 ఎగువన ముగిసింది. మదుపరుల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.12.50 లక్షల కోట్ల మేర పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 76,583.29 పాయింట్ల వద్ద భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలోనే దాదాపు 2100 పాయింట్లు లాభంతో ప్రారంభమవడంతో ఈ ఉత్సాహం కాసేపే అనుకున్నారు. కానీ ఎక్కడా తగ్గేదేలా అన్నట్లుగా దూకుడు సాగింది. ఇంట్రాడేలో 76738.89 పాయింట్ల వద్ద గరిష్టాన్ని తాకింది. చివరికి 2501 పాయింట్ల లాభంతో 116,408. 18 వద్ద ముగిసింది. నిఫ్టీ 198.20 పాయింట్ల లాభంతో 24,263.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ




88.14గా ఉంది. 'సెన్సెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్స్ సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్ షేర్లు మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎల్ అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్ భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 80.11 డాలర్ల వద్ద కొనసాగుతుండగా... బంగారం ఔన్సు ధర 2849 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఏం జరుగుతుందో వేచి చూద్దాం

### - ఎగ్జిట్ పోల్స్‌పై సోనియాగాంధీ



**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ మరి కొద్ది గంటల్లోనే ప్రారంభం కానుడటంతో రాబోయే ఫలితాలు ఎగ్జిట్ పోల్ ఫలితాలనే ప్రతిబింబిస్తాయా? అందుకు భిన్నంగా ఉండబోతున్నాయా? అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఈ నేపథ్యంలో ఎగ్జిట్ పోల్ ఫలితాలపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ మంగళ వారంనాడు తొలిసారి స్పందించారు. పోల్‌స్టర్స్ ఏదైతే అంచనా వేశారో దానికి పూర్తి భిన్నంగా లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వస్తాయని తాను ఆశాభావంతో ఉన్నట్లు చెప్పారు. "ఏం జరుగుతుందో వేచి చూద్దాం" అని మీడియాతో మాట్లాడుతూ అన్నారు.

బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే భారీ మెజారిటీతో గెలుస్తుందని, నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ప్రధాని అవుతారని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. కొన్ని ఎగ్జిట్ పోల్స్ ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని, కొన్ని 350కు పైగా వస్తాయని చెప్పాయి. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు 272 సీట్లు గెలుచుకుంటే మెజారిటీ మార్క్ దాటినట్టే. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను 'ఇండియా' కూటమి నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ఎగ్జిట్ పోల్స్‌ను "మోదీ మీడియా పోల్"గా రాహుల్ గాంధీ అభివర్ణించారు. మోదీ ఫాంటసీ పోల్‌ను ఫలితాలు ప్రతిబింబించాయని అన్నారు. పంజాబ్ సింగర్ పాపులర్ సాంగ్‌ను ప్రస్తావిస్తూ ఇండియా కూటమికి 295 సీట్లు ఖాయమని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# పెరిగిన టోల్ రేట్లు




### - వాహనదారులపై ఐదు శాతం భారం

**న్యూఢిల్లీ:** భారత జాతీయ రహదారి సంస్థ టోల్ రేట్లను పెంచిన విషయం తెలిసిందే. సోమవారం నుంచి కొత్త రేట్లు అమలులోకి వచ్చేశాయి. దేశవ్యాప్తంగా టోల్ రేట్లు సగటును అయిదు శాతం పెరిగినట్లు ఎన్‌హెచ్‌ఏఐ తెలిపింది. ప్రతి ఏడాది జరిగే పెంపులో భాగంగానే ఈ ఏడాది కూడా టోల్ ప్లాజాల వద్ద ట్యాక్సులను పెంచినట్లు ఆ సంస్థ పేర్కొన్నది. వాస్తవానికి ప్రతి ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి కొత్త టోల్ రేట్లను అమలులోకి తెస్తారు. కానీ ఈసారి లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో.. టోల్ ధరలను సోమవారం నుంచి పెంచేశారు. ఈ ఏడాది సగటున అయిదు శాతం మేర టోల్ రేట్లను పెంచినట్లు అధికారులు చెప్పారు. జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలను వాడే వాహనదారులు సోమవారం నుంచి అధిక టోల్ రేట్లను చెల్లించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా 855 టోల్ ప్లాజాలు ఉన్నాయి. దీంట్లో 675 పబ్లిక్ ఫండ్ ప్లాజాలు కాగా, మరో 180 ఇతర చేతుల్లో ఉన్నాయి.

# బెంగళూర్‌లో కుంభవృష్టి...

### - 133 ఏళ్ల రికార్డు బద్దలు



**బెంగళూరు** : బెంగళూరులో ఆదివారం కుంభవృష్టి కురిసింది. ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. దీంతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. రోడ్లన్నీ జలమయమై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈదురు గాలులకు పలు ప్రాంతాల్లో చెట్లు నేలకూలడంతో వాహనాలు ధ్వంసమయ్యాయి. విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆదివారం ఒక్కరోజే నగరంలో 111.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. గత 133 ఏళ్లలో ఇంత వర్షపాతం నమోదు కావడం ఇదే తొలిసారని అధికారులు పేర్కొన్నారు. జూన్ 16, 1891లో బెంగళూరు నగరంలో 101.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించారు. ఇప్పుడు ఆ రికార్డు బద్దలైనట్లు తెలిపారు. మరోవైపు నేటి నుంచి (జూన్ 3) 5వ తేదీ వరకూ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

# ఎగ్జిట్ పోల్స్‌ను ఇంట్లో కూర్చొని తయారు చేశారు

### - వాటికి ఎటువంటి విలువ లేదు : మమతా బెనర్జీ



**కోల్‌కతా:** ఎగ్జిట్ పోల్స్‌కు ఎలాంటి విలువ లేదని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. రెండు నెలల ముందుగానే వాటిని ఇంట్లో తయారు చేశారని ఆమె విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ఈసారి బెంగాల్‌లో టీఎంసీ కంటే బీజేపీకి ఎక్కువ సీట్లు వస్తాయని మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఆదివారం దీనిపై స్పందించారు. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఎగ్జిట్ పోల్స్ లేవని అన్నారు. విలువ లేని ఇలాంటి ఎగ్జిట్ పోల్స్‌ను పత్రికలు చూపిస్తున్నాయని విమర్శించారు. '2016, 2019, 2021లో ఎగ్జిట్ పోల్స్ ఎలా నిర్వహించారో మనం చూశాం. అంచనాలు ఏవీ నిజం కాలేదు' అని ఒక టీవీ ఛానెల్‌తో అన్నారు. ఎగ్జిట్ పోల్స్‌ను మీడియా కోసం కొందరు వ్యక్తులు రెండు నెలల కిందట ఇంట్లో తయారు చేశారని ఆమె ఆరోపించారు. అందుకే వాటికి ఎలాంటి విలువ లేదని అన్నారు.కాగా, తన ఎన్నికల సభలకు వచ్చిన ప్రజా స్పందనను ఎగ్జిట్ పోల్స్ ధృవీకరించ లేకపోయాయని మమతా బెనర్జీ ఎద్దేవా చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కోటాను ముస్లింలు తీసుకుంటున్నారని బీజేపీ తప్పుడు ప్రచారం చేసిందని ఆమె విమర్శించారు. ముస్లింలు బీజేపీకి ఓటు వేస్తారని తాను అనుకోనని అన్నారు. అలాగే బెంగాల్‌లో సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు బీజేపీకి సహకరించాయని మమతా బెనర్జీ మరోసారి ఆరోపించారు.

# ఐఎస్ఐకి సమాచారం లీక్

### - బ్రహ్మోస్ మాజీ ఇంజనీర్‌కు జీవిత ఖైదు విధించిన కోర్టు



**ముంబై:** పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ కోసం పని చేసిన బ్రహ్మోస్ మాజీ ఇంజినీర్‌కు కోర్టు జీవిత ఖైదు విధించింది. కీలకమైన సాంకేతిక సమాచారాన్ని లీక్ చేసిన ఆరోపణల కేసులో 14 ఏళ్లు కఠిన కారాగార శిక్షతోపాటు రూ.3,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. మహారాష్ట్ర నాగపూర్‌లోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఇంజినీర్‌గా నిశాంత్ అగర్వాల్ గతంలో పని చేశాడు. బ్రహ్మోస్ కేంద్రంలో నాలుగేళ్ళు విధులు నిర్వహించాడు. పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ)కు కీలకమైన సాంకేతిక సమాచారాన్ని అతడు లీక్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.

దీంతో 2018 లో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు చెందిన మిలిటరీ ఇంటెలిజెన్స్, యాంటీ టెర్రరిజం స్క్వాడ్స్ (ఏటీఎస్) సంయుక్త ఆపరేషన్‌లో అతడ్ని అరెస్టు చేశారు. కాగా, అధికారిక రహస్యాల చట్టం, ఐటీ చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద నమోదైన కేసులో నిశాంత్ అగర్వాల్‌ను దోషిగా నాగపూర్ జిల్లా కోర్టు నిర్ధారించింది. 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 3,000 జరిమానా విధిస్తూ అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎంవీ దేశ్‌పాండే సోమవారం తీర్పు ఇచ్చారు. అయితే గత ఏడాది ఏప్రిల్‌లో బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ నిశాంత్ అగర్వాల్‌కు బెయిల్ మంజూరు చేసింది.



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

సైకిల్ తొక్కటం
సమాజానికి, వ్యక్తికి
ఎంతో మేలు
- సైకిల్ తొక్కే
ప్రతి ఒక్కరికీ చంద్రబాబు
శుభాకాంక్షలు

3

# లెక్క... పక్కా!

## ఓట్ల లెక్కింపు నేడే





- రాష్ట్ర ప్రజల్లో పరాకాష్టకు చేరిన జగన్ వ్యతిరేకత
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా భారీ గెలుపుతో వైసీపీ ఓటమి సంకేతాలు
- కూటమి ఏర్పాటుతో డీలాపడిన జగన్ శిబిరం
- నెలకుపైగా వైసీపీ నోట ఓటమి మాట
- నేటి కౌంటింగ్‌లో గందరగోళానికి కుట్రల బాట
- కూటమి భారీ గెలుపు తథ్యమన్న ఎగ్జిట్ పోల్స్
- ఐదేళ్ల జగనాంధకారానికి నేటితో తెర

రాష్ట్ర ప్రజలు ఆతృతగా ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. రాష్ట్రంలో 175 శాసనసభ, 25 లోక్ సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో చరమాంకమైన ఓట్ల లెక్కింపు ఈరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. లెక్కింపు మొదలైన మొదటి రెండు గంట ల్లోనే గెలుపోటముల సరళి తెలిసే అవకాశముంది. నేటి మధ్యాహ్నానికి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎవరి పక్షాన నిలబడ్డారో స్పష్టమైనా.. తుది ఫలితాలు సాయంత్రానికి వెలువడతాయని ఎన్నికల అధికారులు తెలిపారు.

- పూర్తి కథనం 2లో..

### ఎన్టీఆర్ ఫౌండేషన్‌కు మన్నవ మోహన్‌కృష్ణ రూ.2 కోట్లు విరాళం

- టీడీపీ అధినేత చంద్రబాబుకు చెక్కు అందజేత

3

### పొలిటికల్ పెన్‌కౌంటర్



అధికారం అందుకున్న మరుక్షణం ప్రజావేదికను కూల్చినపుడే జగన్ ఓడిపోయాడు. గద్దెనెక్కిన దగ్గర్నుంచే ఓటమికి బాటలేసుకున్న జగన్, మంచి చేస్తే మళ్లీ గెలుస్తానన్న భయంతో విధ్వంసపు బాటనే ఎన్నుకున్నాడు. ఇవ్వాళ జరిగే లెక్కింపు జగన్ ఎంత భయంకరంగా ఓడాడో అధికారికంగా తెలుసుకోడానికే.

కూకటితో పెకలించగ
జగను -'ప్రజావేదిక'!
తన తప్పును తెలుసుకొనగ
అనుభవించు పాపమిక..!!

'వై నాట్'కు పడెను -గాటు
జలగన్నది పెద్ద రంధి!
పోస్టల్ బ్యాలెట్ నుంచె
పతనానికి పడెను నాంది!!

అజాతశత్రు కన్నీటికి
చలించె -రాష్ట్రమానాడు!
జగనాసుర పీచమణచ
జ్వలించెనుగ.. ఈనాడు!?

బాబు పవను మోదీలకు
జనమిచ్చిరి జయం జయం!
లోక కంట పాలకునకు
రాజకీయ నిమజ్జనం!

-మహాదేవ

## ఐదేళ్ల కష్టాలకు నేటితో విముక్తి

- ఎన్నికల్లో శ్రమించిన అందరికీ అభినందనలు
- కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలి
- ఓట్ల లెక్కింపులో అనుమానం వస్తే వెంటనే ఆర్వోకు ఫిర్యాదు చేయాలి
- పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై రాద్ధాంతం చేస్తున్న వైసీపీకి సుప్రీంకోర్టులోనూ మొట్టికాయలే
- కౌంటింగ్‌లో హింసకు వైసీపీ కుట్ర
- కూటమి కౌంటింగ్ ఏజెంట్లు సంయమనం కోల్పోవద్దు
- నిబంధనలు అమలయ్యేలా పట్టుబట్టాలి
- టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు సూచనలు

3



### అప్పులు తెచ్చి సొంత కాంట్రాక్టర్లకు చెల్లింపులు

- ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు అప్పులు, చెల్లింపులు చేయకుండా అడ్డుకోవాలి
- సీఈసీకి అచ్చెన్నాయుడు లేఖ

2

### 'అప్పుల ఆంధ్రప్రదేశ్'గా మార్చిన జగన్‌రెడ్డి

- టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య

6

### సజ్జల, పేర్ని నానిని పోలీసులు కస్టడీలోకి తీసుకోవాలి

- ఎమ్మెల్సీ రామ్ భూపాల్‌రెడ్డి

6

### పిన్నెల్లికి సుప్రీంకోర్టు షాక్

కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లోకి వెళ్లొద్దని ఆంక్షలు

5

### నేటి కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

- పటిష్ట ఏర్పాట్లు చేశామన్న సీఈఓ

- వివరాలు 5 లో..

### ఓటింగ్‌లో ప్రపంచ రికార్డు సృష్టించాం

- సీఈసీ రాజీవ్ కుమార్

- వివరాలు 12 లో..

### మంత్రులు రాష్ట్రం వదలి పారిపోవడం ఖాయం

- టీడీపీ నేత బొండా ఉమా

- వివరాలు 5 లో..

పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారం..

### సుప్రీంలో వైసీపీకి ఎదురుదెబ్బ

- వివరాలు 7 లో..